కర్నూలు | నంద్యాల
వార్త
13 నవంబరు, 2022 ఆదివారం పేజీలు 4

## శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి రూ.7లక్షల ఆదాయం



**బేతంచెర్ల, నవంబర్12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివార్లలో వెలసిన శ్రీ మద్దిలేటి లక్ష్మి నరసింహస్వామి ఆలయానికి శనివారం ఒక్కరోజే రూ.7,09,900ల ఆదాయం చేకూరినట్లు ఈవో పాండురంగారెడ్డి తెలిపారు.కార్తీక మాసంలో శనివారం కావడంతో భక్తులు తెల్లవారుజాము నుంచే మెట్టు మెట్టుకు దీపాలను వెలిగించి పూజలు చేశారు.అనంతరం వివిధ రూపాలలో మొక్కులు చెల్లించుకున్నారు.వివిధ సేవల టిక్కెట్లు,లడ్డూ ప్రసాదాల టిక్కెట్లు,కేశఖండన, లీజుల ద్వారా ఈ మొత్తం చేకూరినట్లు ఈవో తెలిపారు.

## ఆర్థిక మంత్రి బుగ్గనకు స్వాగతం పలికిన మాజీ క్రికెట్ కెప్టెన్ ధోని

**బేతంచెర్ల, నవంబర్12, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాధ్‌రెడ్డికి భారత మాజీ క్రికెట్ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోని ఇండియా సిమెంట్ ప్రతినిధిగా చెన్నైలో శనివారం స్వాగతం పలికా రు.ఇండియా సిమెంట్ 75సంవత్సరాల ఉత్సవాలలో భాగంగా చెన్నైలో జరుగుతున్న కార్యక్రమానికి హాజరైన ఆర్థిక మంత్రి బుగ్గనకు ఇండియా సిమెంట్ చైర్మన్‌తోపాటు ఎంఎస్ ధోని బోకే ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ధోనితో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు.



## భక్త జనసందోహంతో శ్రీశైలక్షేత్రం మహాపుణ్యక్షేత్రం

శ్రీశైల మహాపుణ్యక్షేత్రం కార్తిక శోభతో భక్తుల సందడితో కళకళలాడుతుంది.కార్తికమాసంలో రెండవ శనివారం సెలవుదినం కావడంతో భక్తులు అదిక సంఖ్యాలో క్షేత్రాన్ని సందర్శించారు.



వివరాలు 2లో



**సిబ్బందికి ప్రత్యేక విధులు:'-** భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా సదుపాయాలను కల్పించేందుకై దేవస్థానం పర్యవేక్షకులకు,ఇతర సిబ్బందికి ప్రత్యేక విధులను కేటాయించడం జరిగింది.కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న ఎప్పటికప్పుడు దర్శనం క్యూలైన్లను,ఆర్జితసేవ క్యూలైన్లను ఆలయ ప్రాంగణాన్ని పరిశీలిస్తు పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

**దర్శనం ఏర్పాట్లు:-**కాగా భక్తుల రద్దిని ధృష్టిలో పెట్టుకోని వేకువజామున గం.3.00లకు ఆలయ ద్వారాలు తెరచి,ప్రాతకాల పూజల అనంతరం వేకువజామున గం.4.30ల నుంచి సాయంకాలం గం.4.00ల వరకు దర్శనాలు కల్పించబడ్డాయి.అదే విధంగా తిరిగి సాయంత్రం గం.5.30ల నుంచి రాత్రి గం.11.00ల వరకు దర్శనాలు కొనసాగాయి.

ఈ రద్ది రోజులల్లో భక్తులకు స్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది.ఈ రద్దిరోజులలో సామూహిక అభిషేక సేవాకర్తలకు కూడా అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది.

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్12,ప్రభాతవార్త**

## నూతన ఆర్టీసీ బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

- ఆర్టీసీ బస్సు సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి



ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

**ఆదోనిలీగల్, నవంబర్12, ప్రభాతవార్త ;** ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడం సురక్షితమని ఆర్టీసీ బస్సు సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని ప్రయాణికులకు ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి సూచించారు. ఈ నేపథ్యంలో శనివారం ఎమ్మెల్యే ఆర్టీసీకి చెందిన అద్దె బస్సును బస్టాండులో ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 14 బస్సులను టెండర్‌కు పిలవడం జరిగిందన్నారు. అందులో ఆదోని డిపోకు సంబంధించి ఆరు బస్సులకు అనుమతులు వచ్చాయన్నారు. అందులో 4 బస్సులు ఏసీ స్లీపర్‌లు హైదరాబాద్‌కు బెల్‌కు వెళ్తాయన్నారు. మిగిలిన 2 బస్సులు నాన్ ఏసీలు బస్సు సర్వీసులని చెప్పారు. ఈ అద్దె బస్సులకు 9 సంవత్సరాలు లీజు కాలం ఉంటుందన్నారు. డిపో అధికారులు బస్సులను బయటికి వెళ్లేటప్పుడు పరిశుభ్రంగా ఉంచేలా చూడాలన్నారు. ఆర్టీసీ బస్సులు డిపోలో కూడా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేలా డీఎం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం వెంకటరామం, డిపో సిబ్బంది, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## సాధుకొట్టం,మాదాసుపల్లె గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం



**బనగానపల్లె, నవంబర్12, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని పాతపాడు గ్రామ సచివాలయం పరిధిలో గల సాధుకొట్టం,మాదాసుపల్లె గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి శనివారం నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గడప గడపకు వెళ్లి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు.అలాగే గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ ప్రజలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.అర్హులైన వారు ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకుంటే ఆ పథకాలు వారికి అందేటట్లుగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుండి అనుహ్య స్పందన లభిస్తుందని చెప్పారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో ఇప్పటికే 98శాతం నెరవేర్చడం జరిగిందని అయితే జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలు ఎలా అవుతున్నాయంటూ ప్రజలనే స్వయంగా అడిగి తెలుసుకోవడం జరిగింది.ఏది ఏమైనా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించడం జరుగుతుందని అలాంటి నాయకుడు మళ్లీ ముఖ్యమంత్రి అయితే అర్హులైన ప్రతిఒక్కరికి పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి పొందడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఎన్నికలు ఎప్పుడు జరిగినా కూడా వైఎస్సార్‌సీపీని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో శివరామయ్య,వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దం రామోహన్‌రెడ్డి,యాగంటి దేవస్థానం ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,బనగానపల్లె మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ సన్నాల జనార్ధన్‌రెడ్డి,ఎంపిటిసి బెడదల రామేశ్వరరెడ్డి,మూల రంగస్వామి,కుమ్మరి మహేష్,సంగు రామసుబ్బారెడ్డి,బెడదల నారాయణరెడ్డి,శ్రీనివాసరెడ్డి,గడ్డం కృష్ణారెడ్డి,బండి బ్రహ్మానందరెడ్డి,ఈశ్వర్‌నాయక్,వైఎస్సార్‌సీపీ కాపు సంఘం నాయకులు జోలాపురం సాధనగిరి నాగార్జునరెడ్డి,శివారెడ్డి,సుధాకర్,శ్రీనివాసులు,గోపాల్,ఈడిగ చిన్నస్వామి,బెడదల శివశంకర్‌రెడ్డి,సత్యంరెడ్డి,రంగస్వామి,హోటల్ సుబ్బారెడ్డి,దొనపాటి వెంకటేశ్వర్లు,సాధుకొట్టం వైసీపీ నాయకులు గోపాల్‌రెడ్డి,స్వామిరెడ్డి,నారాయణ,కొట్టం మద్దిలేటి,వెంకటనరసింహుడు, వెంకటరాముడు,వైసీపీ నాయకులు పెద్దరామదాసు,వెంకటేశ్వర్లు,మండల అధికారులు,గ్రామ సచివాలయ సిబ్బంది,వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 16,17,18 తేదిలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన

**కర్నూలు న్యూసిటి, నవంబరు 12, ప్రభాతవార్త:** ఈనెల 16,17,18 తేదిల్లో మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లా పర్యటన విజయవంతం చేయాలని టిడిపి నంద్యాల పార్లమెంటు జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి, కర్నూలు పార్లమెంటు జిల్లా అద్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు కోరారు. కార్యక్రమంలో గొర్రెల పెంపకం చైర్మన్ నాగేశ్వర్‌యాదవ్, టిడిపి నాయకులు సోమిశెట్టి నవీన్, నాగేంద్ర, కార్పొరేటర్ పరమేష్, సుబాష్ చంద్రబోష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని జిల్లా చంద్రబాబు పర్యటనను విజయంతం చేద్దామని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న సోమిశెట్టి, గౌరు

## లైమ్ స్టోన్, మైనింగ్ లీజ్ లకు సంబంధించిన ఎంఎండీఆర్ పాలసీలో మార్పులకు సూచన

### పాణ్యం సిమెంట్స్ అండ్ మినరల్ ఇండస్ట్రీ గురించి మంత్రి ప్రస్తావన

### ఆర్థిక మంత్రి బుగ్గనకు జ్ఞాపికను అందజేసిన ఇండియా సిమెంట్స్ లిమిటెడ్ డైరెక్టర్ రూప గురునాథ్

# నిర్మాణ రంగంలో ఇండియా సిమెంట్స్ కీలకం

### ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్



**కర్నూలు, నవంబర్, 12, ప్రభాతవార్త ;** లైమ్ స్టోన్ , మైనింగ్ లీజ్ లకు సంబంధించి కేంద్రం ఎంఎండీఆర్ పాలసీలో స్వల్ప మార్పులు చేపడితే మరింత పారిశ్రామికాభివృద్ధి సాధ్యమవుతుందని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంధ్రనాథ్ సూచించారు. తన సొంత జిల్లా కర్నూలులో మంత్రి బుగ్గన తాత సహ వ్యవస్థాపకులుగా 1956లో ప్రారంభమైన పాణ్యం సిమెంట్స్ అండ్ మినరల్ పరిశ్రమ కోసం ఆనాడు డెన్మార్క్, జర్మనీ నుంచి తెచ్చిన కీమ్ ఖనిజం గురించి ఆయన జ్ఞప్తి చేసుకున్నారు. ఇటీవల ఏపీలో రామ్ కో సిమెంట్ పరిశ్రమ ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వ్యాఖ్యలే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక విధానమని మంత్రి బుగ్గన స్పష్టం చేశారు. పారిశ్రామికవేత్తలకు ఏ చిన్న ఇబ్బంది వచ్చినా ఒక్క ఫోన్ కాల్ దూరంలో ముఖ్యమంత్రి తానే స్వయంగా చెప్పి భరోసానిచ్చిన విధాన్ని మంత్రి ప్రస్తావించారు. ధృఢమైన భరత జాతి 'నిర్మాణం'లో ఇండియా సిమెంట్స్ లిమిటెడ్ కీలకంగా భాగస్వామ్యమైందని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వివరించారు. దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద సిమెంట్ పరిశ్రమ ఐసీఎల్ అని ఆయన తెలిపారు. ప్రధాన మంత్రి మోదీ ఆంధ్రప్రదేశ్ లోని విశాఖలో పర్యటిస్తుండడం వల్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈ కార్యక్రమానికి రాలేకపోయారని ఐసీఎల్ ప్లాటినం జూబ్లీ వేడుకల కార్యక్రమంలో మంత్రి పేర్కొన్నారు. శంకర్ లింగ్ అయ్యర్, నారాయణ స్వామిల వ్యవస్థాపక అధ్యక్షులుగా 1946లో మొదలైన ఐసీఎల్ ప్రయాణం నేటికీ విజయవంతంగా కొనసాగడం వారి విజన్ కి నిదర్శనమన్నారు. 1.3 మిలియన్ టన్నులతో మొదలై 6 మిలియన్ టన్నుల సామర్థ్యానికి చేరడం ఎన్.శ్రీనివాసన్ సారథ్యంలోని ఐసీఎల్ గ్రూప్ కృషి, అంకితభావానికి తార్కాణంగా మంత్రి తెలిపారు. టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ గోల్డెన్ జూబిలీ వేడుకల సందర్భంగా రూపొందించిన వాణిజ్య ప్రకటన గురించి మంత్రి బుగ్గన ప్రత్యేకంగా ప్రస్తావించారు. స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కోసం జెఎన్ టాటా లండన్ పర్యటించినపుడు బ్రిటీష్ రైల్వే అధ్యక్షుడితో టాటా మాట్లాడిన మాటలతో రూపొందించిన ఆ వాణిజ్య ప్రకటన ప్రత్యేకతను తెలిపారు. శంకర్ సిమెంట్స్, కోరమాండల్ సిమెంట్స్, రాశి సిమెంట్స్ , చెన్నై సూపర్ కింగ్స్, తమిళనాడు ప్రీమియర్ లీగ్ ఇండియా సిమెంట్స్ లిమిటెడ్ సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. శ్రీనివాసన్ సాధించిన ఘన విజయాలుగా బుగ్గన అభిప్రాయం వ్యక్తం చేశారు. వేస్ట్ హీట్ రికవరీ సిస్టం, విండ్ పవర్ , కోల్ మైన్స్ వంటి రంగాలలోనూ సత్తా చాటుతుందన్నారు. 2047 పారిశ్రామికాభివృద్ధి లక్ష్యంతో ప్రధాని మోదీ నాయకత్వంలో స్వదేశీ ఉత్పత్తి రంగంలో చిరునామాగా నిలిచే లక్ష్యంగా భారత్ అడుగులు వేస్తున్నట్లు పేర్కొన్నారు.

రానున్న ఐదేళ్ల కాలంలో ప్రపంచంలోని నాలుగు అగ్రదేశాలలో భారత్ ఒకటిగా నిలుస్తుందన్నారు. రూ.లక్ష కోట్లు మౌలిక వసతుల కల్పన కోసం దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుండడమే అందుకు నిదర్శనమన్నారు. అంతకుముందు భారత మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనిని ఆర్థిక మంత్రి బుగ్గన మర్యాదపూర్వకంగా కలిశారు. సమయానికి తగు నిర్ణయాలు తీసుకోవడంలో తన శైలి ప్రత్యేకమని మంత్రి బుగ్గన ధోనిని ప్రశంసించారు. 'ఐసీఎల్' 75 సంవత్సరాల ప్రయాణంపై రూపొందించిన వీడియో ప్రత్యేకాకర్షణగా నిలిచింది. కార్యక్రమ ప్రారంభానికి ముందు ఇండియా సిమెంట్స్ లిమిటెడ్ వీసీ, ఎండీ ఎన్.శ్రీనివాసన్, కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి ఎల్.మురుగన్ లతోనూ మంత్రి సమావేశమయ్యారు. చెన్నైలోని కలైవనార్ అరంగం వేదికగా జరిగిన ఇండియా సిమెంట్స్ లిమిటెడ్ ప్లాటినం జూబిలీ వేడుకలకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సహా తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి, కేంద్ర మత్స్య, పశుసంవర్ధక సహాయ శాఖ మంత్రి ఎల్.మురుగన్, తమిళనాడు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి తంగం తెన్నెరసు, గోవా ప్రభుత్వ జలవనరుల శాఖ మంత్రి సుభాష్ శిరోత్కర్ ఇండియా, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఓ.పన్నీర్ సెల్వం, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు అన్నామలై, పార్లమెంట్ సభ్యులు, సిమెంట్స్ లిమిటెడ్ రూప గురునాథ్ తదితరులు హాజరయ్యారు.

## జనసేన పార్టీవి అనవసర రాద్ధాంతాలు

- పేదలందరికీ సొంత గృహాలు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం
- ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి



పాత్రికేయులతో మాట్లాడుతున్న ఎంఎల్ఏ

**వగరూరు(మంత్రాలయం), నవంబర్ 11, ప్రభాత వార్త:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీల గృహ నిర్మాణాలపై జనసేన పార్టీ అనవసర రాద్ధాంతం చేస్తోందని వైసిపి జిల్లా అధ్యక్షులు,ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని వగరూరు గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా జగనన్న కాలనీలలో నిర్మిస్తున్న గృహాలను వైసిపి యువజన నాయకులు వై.ప్రదీప్‌రెడ్డితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ సినిమాల్లో నటించినట్లు నిజ జీవితంలో నటిస్తే ప్రజలెవరూ నమ్మేస్థితిలో లేరన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను ఇంటింటికీ అడిగి తెలుసుకున్నారు.అనంతరం గ్రామ వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు.చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిని చేయడానికి పవన్ కళ్యాన్ ఆరాటపడుతున్నారని పేర్కొన్నారు.నియోజకవర్గంలో సుమారు 5 వేల ఇళ్ళు మంజూరు కాగా 50 శాతం గృహాల నిర్మాణాలు పూర్తి అయినట్లు వెల్లడించారు.మిగిలిన 50 శాతం గృహాలు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయన్నారు.రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే జనసేన పార్టీ ప్రభుత్వంపై విమర్శలు చేస్తుందన్నారు.వాస్తవాలు తెలుసుకోకుండా ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి,ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి,బూదూరు లక్ష్మీనారాయణ రెడ్డి,కాంతరెడ్డి, రాఘవరెడ్డి, మధుసుదన్‌రెడ్డి,వీరారెడ్డి,సర్పంచ్ లింగారెడ్డి ,పి ఆర్ఏఈ నరసింహులు,ఏపిఓ తిమ్మారెడ్డి, ఏపిఎం జయశ్రీ,ఇంఛార్జ్ ఆర్ఐ ఆనంద్ పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే జగనన్న లక్ష్యం

– ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి రూ. 7లక్షల రుపాయల చెక్కు అందించిన ఎమ్మెల్యే శ్రీదేవి..



2లో

**వెల్దుర్తి, నవంబర్12, ప్రభాతవార్త :** ప్రజల సంక్షేమమే జగనన్న లక్ష్యమని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు.మండలంలోని ఎస్.బోయినపల్లి గ్రామంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎమ్మెల్యే ఆ గ్రామానికి చేరుకోగానే గ్రామవైకాపా నాయకులు యస్.అశోక్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వైకాపా కార్యకర్తలు మేళతాళాలు,బాణసంచాతో స్వాగతం పలికారు.ఎమ్మెల్యే శ్రీదేవి గ్రామపెద్దలు కాంతారెడ్డి,అశోక్‌రెడ్డితో కలిసి గ్రామంలోని గడపగడపకు తిరిగారు.ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమపథకాల కరపత్రాలను వారికి అందించారు.గ్రామంలోని ఓ కాలనీలో చిన్నారి పుట్టినరోజు వేడుకల్లో సైతం ఎమ్మెల్యే శ్రీదేవి పాల్గొని కేక్ కట్ చేసి ఆ చిన్నారికి తినిపించి కానుకను ఇచ్చారు.తెదేపా నాయకులు ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో మీ వద్దకు వచ్చి మాయమాటలు చెప్పి పోతారని వాటిని నమ్మవద్దన్నారు.జగనన్న ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరుతుందన్నారు.ఎక్కడ అవినీతి,అక్రమాలకు తావు లేకుండా అమ్మఒడి దగ్గర నుంచి ప్రతి పథకానికి సంబంధించిన నగదు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి వచ్చి చేరుతుందన్నారు.ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాల క్యాలెండర్‌లో ప్రకటించిన తేదీల్లో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు.అదేవిధంగా గ్రామానికి చెందిన రైతు ఉలిందకొండ సూరన్నఅప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నారు.

## రాయలసీమ ప్రజలకు ద్రోహం చేయడం తగదు

### -శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణానికి 64 గ్రామాలు, 87 వేల ఎకరాలు త్యాగం

**నంద్యాల, నవంబరు 12, ప్రభాతవార్త:** వెనకబడిన ప్రాంతాలకు సిఆర్‌డిఎ చట్టం గొడ్డలిపెట్టులాంటిందని రాష్ట్ర సంపద 29 గ్రామాల అమరావతికే అంటే ప్రాంతీయ ఉద్యమాలు పెరుగుతాయని రాయలసీమ సాగునీటి సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం నంద్యాల పట్టణంలో నూనెపల్లె శివాలయంలో సీనియర్ న్యాయవాది శంకరయ్య అధ్యక్షతన రైతుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం కోసం రాయలసీమ వాసులు 64 గ్రామాలు, 87 వేల ఎకరాల భూమిని రైతులు త్యాగం చేయలేదా అని ప్రశ్నించారు. హైకోర్టులో అమరావతి రైతుల తరుపున సీనియర్ న్యాయవాదుల వాదనలు మరో మారు ప్రాంతీయ ఉద్యమాలకు ఊతం ఇచ్చేలా ఉందని అందోళన వ్యక్తం చేశారు. సిఆర్‌డిఎ చట్టంపై రాష్ట్ర ప్రభుత్వం సవరణలు చేసే హక్కులేదని చెప్పడం చాల దారుణమన్నారు. కర్నూలు జిల్లాలో శ్రీశైలం ప్రాజెక్టు కోసం భూములు త్యాగం చేసి రైతులు చెట్టుకోకరు, పుట్టకోకరు చెల్లాచెదురై కుటుంబాలు చిన్నాబిన్నయమయ్యాయని అవేదన వ్యక్తం చేశారు. రాయలసీమ రైతుల త్యాగంతో మూడు పంటలకు చేపలు, రొయ్యల చెరువులకు సాగునీరు తీసుకుంటూ అభివృద్ధి చెందిన అమరావతి ఉద్యమకారులు శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితుల త్యాగాన్ని అవహేళన చేస్తు ప్రకటనలు ఇస్తున్నా అన్ని రాజకీయ పార్టీలు అడ్డుకోవడం లేదన్నారు. రాయలసీమకు కల్పించిన హక్కుల సాధనకు ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్థసారధి, కొండారెడ్డి, సుబ్బారావు, రామస్వామి, విశ్రాంతి ఎస్ఐ మాధవరావు, వెంకటసుబ్బయ్య, రాంమూర్తి, నారాయణగౌడ్, సుబ్బారెడ్డి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



## భక్త జనసందోహంతో
# శ్రీశైలక్షేత్రం మహాపుణ్యక్షేత్రం

**(మొదటి పేజీ తరువాయి)** అదే విధంగా రద్దిరోజులలో గర్భాలయ అభిషేకాలు పూర్తిగా నిలుపుదల చేయబడుతాయి. ఉదయాస్తమానసేవ మరియు ప్రదోశకాలసేవకర్తలకు మాత్రం ఆయా సేవలని న్నంటిని జరిపించే అవకాశం కల్పించబడింది. ఈ సేవలకు పరిమితంగానే అనగా రోజుకు ఒక్కొక్క సేవకు 6 టికేట్లు మాత్రమే ఇస్తున్న కారణంగా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

**క్యూలైన్లలో అల్పాహారం:**–కారి ్తకమాసమంతా క్యూకాంప్లేక్స్ లో వేచివుండే భక్తులకు నిరంతరం అల్పాహారం, బిస్కేట్లు మరియు మంచినీరు అందజేయబడుతున్నాయి. అదే విధంగా ఉదయం వేళలలో పాలు కూడా అందజేయబడుతున్నాయి.

**కార్తికదీపోత్స వం:**–భక్తులు కార్తికదీపారాధన చేసుకునేందుకు వీలుగా ఆలయ ఉత్తర మాడ శివవీది మరియు గంగాధరమండపం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది.

**అన్నప్రసాదాల వితరణ:**–భక్తులకు అన్నదాన భవనంలో ఉదయం 10.30 నుండి 03.30 గంటల వరకు అన్నప్రసాదాల వితరణ చేయబడుతాయి. సాయంత్రం గం. 6.30ల నుంచి భక్తులకు అల్పాహారం ఏర్పాటు



చేయబడుతాయి. క్యూకాంప్లేక్సు లో దర్శనానికి వేచి ఉండే భక్తులకు మంచినీరు, బిస్కేట్లు, అల్పాహారం అందజేయబడుతున్నాయి. రద్దిరోజుల్లో ఉధయం వేళలో క్యూకాంప్లే లో వేడిపాలను కూడా అందజేయడం జరుగుతుంది.

**లడ్డుప్రసాదాలు:–** కార్తికమాసంలో వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన సంఖ్యాలో లడ్డు ప్రసాదాలు సిద్దం చేయబడ్డాయి. మొత్తం 9 కౌంటర్ల ద్వారా ఈ లడ్డు ప్రసాదాలు విక్రయించబడుతున్నాయి.

# బేతంచెర్లలో ఆగని ఎక్స్‌ప్రెస్ రైళ్లు - అవస్థల్లో జనం




బేతంచెర్ల రైల్వేస్టేషన్

**బేతంచెర్ల, నవంబర్12, ప్రభాతవార్త:** పారిశ్రామిక కేంద్రమైన బేతంచెర్ల రైల్వేస్టేషన్‌లో కరోనా కారణంగా బంద్ అయిన ఎక్స్‌ప్రెస్ రైళ్లు నేటికి ఆగకపోవడంతో జనం తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. బేతంచెర్ల పారి శ్రామికంగా అభివృద్ధి చెందడంతో ఈ రైల్వేస్టేషన్ నుండి కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాలకు వెళ్లేవారి సంఖ్య అధికంగా ఉంటుంది. అలాగే నాపరాయి, రంగు రాళ్ల కోసం ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వారి సంఖ్య కూడా అధికంగానే ఉంటుంది. అలాగే ఒడిస్సా, బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, రాజస్థాన్‌ల నుండి ఉపాధి కోసం వచ్చే కూలీలు సైతం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వీరితోపాటు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, మెడికల్, ఇంజనీరింగ్ విద్యార్థులు, ఉన్నత చదువులు ఇతర రాష్ట్రాల్లో చదువుతున్న విద్యార్థులు తక్కువ ఖర్చుతో ఎక్కువ సౌకర్యవంతమైన రైలు ప్రయాణం పై మక్కువ చూపుతారు. అయితే 2020 మార్చిలో అప్పటి వరకు బేతంచెర్ల రైల్వేస్టేషన్‌లో ఆగుతున్న అమరావతి, కొండవీడు, పెద్ద అమరావతి, ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌లతోపాటు మరికొన్ని ఎక్స్‌ప్రెస్‌లు ఆగేటివి. 2020 మార్చిలో పూర్తిగా రైళ్ల రాకపోకలను రద్దు చేసిన రైల్వేశాఖ పునరుద్ధరణ చేసిన తరువాత ఆయా రైల్వేస్టేషన్ల పరిధిలోని ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేలు, ఎంపిల అంగీకారం మేరకు రైళ్లను ఆపడం జరుగుతూ వచ్చింది. అయితే ఒక్క ఎక్స్‌ప్రెస్ రైలును కూడా బేతంచెర్ల రైల్వేస్టేషన్‌లో నాటి నుండి నేటి వరకు ఆపకపోవడంతో దూరప్రయాణాలు చేసేందుకు వ్యయప్రయాసలకు గురవుతున్నామని పలుమార్లు పారి శ్రామికవేత్తలు, విద్యార్థులు, యువకులు వినతిపత్రాలను రైల్వే అధికారులకు అందజేశారు. అయిన ఇప్పటి వరకు ప్రభుత్వం స్పందించలేదని ఇప్పటికైనా నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి, ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని ఎక్స్‌ప్రెస్ రైళ్లను బేతంచెర్ల రైల్వేస్టేషన్‌లో ఆగే విధంగా చూడాలని కోరుతున్నారు.

## ప్రజల సంక్షేమమే జగనన్న లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి)** అతని భార్య సాలమ్మకు ప్రభుత్వం నుంచి వచ్చిన రూ. 7లక్షల రుపాయల చెక్కును గ్రామపెద్దలు, వైకాపా నాయకులతో ఎమ్మెల్యే శ్రీదేవి అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు యన్. కాంతారెడ్డి, గ్రామవైకాపా నాయకులు యన్. అశోక్‌కుమార్‌రెడ్డి , డిప్యూటీ తహాశీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఇఓఆర్డీ నరసింహులు, ఏఓ అక్బర్‌బాష, ఆర్ఐ అబ్దుల్‌కలాం, జడ్పీటిసి సుంకన్న, వైకాపా నాయకులు రాధాక్రిష్ణారెడ్డి, క్రిష్ణారెడ్డి, రామయ్య, అల్లుగుండు శ్రీరాంరెడ్డి, నర్సాపురం యన్. క్రిషారెడ్డి, ఎస్. క్రిషారెడ్డి, రత్నాపల్లి భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సర్వరోగ
## నివారణిలాంటిది లోక్‌అదాలత్....
### - రెండో అదనపు జిల్లా జడ్జి భూపాల్‌రెడ్డి



లోక్‌అదాలత్ కార్యక్రమంలో మాట్లాడుతున్న రెండో అదనపు జిల్లా జడ్జి భూపాల్‌రెడ్డి

**ఆదోనిలీగల్, నవంబర్12, ప్రభాతవార్త ;** వివిధ రకాల కేసులతో సతమతమవుతున్న బాధితులకు 'లోక్ అదాలత్' కార్యక్రమం సర్వరోగ నివారిణి లాంటిదని రెండో అదనపు జిల్లా జడ్జి భూపాల్‌రెడ్డి, సీనియర్ సివిల్ జడ్జి శైలజలు అన్నారు. శనివారం ఆదోని జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ వివిధ రకాల కేసులకు చెందిన బాధితులు ఎక్కువ ఖర్చు లేకుండా సర్వ రోగ నివారణి లాంటి లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకుని సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. సివిల్, క్రిమినల్‌లతో పాటు ప్రమాదాల కేసులు లాంటివి ఈ కార్యక్రమంలో న్యాయం పొందవచ్చున్నారు. దాదాపు 358 కేసులు పరిష్కారమైనాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, జూనియర్, సివిల్ జడ్జిలు హిమబిందు, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్, 2వ అదనపు జూనియర్ జడ్జి వి.వి.లక్ష్మి, బెంచ్ న్యాయవాదులు శివకుమార్‌స్వామి, వీరేష , సి. ఆనంద్, తాయన్న, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టూ వీలర్స్ మెకానిక్‌లను ప్రభుత్వం గుర్తించాలి



టూ వీలర్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర యంలో ర్యాలీ చేస్తున్న మెకానిక్‌లు

**పత్తికొండ, నవంబర్12, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టూ వీలర్స్ మెకానిక్స్‌ను ప్రభుత్వం గుర్తించాలని టూ వీలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ధర్మారావు కోరారు. శనివారం పత్తికొండ పట్టణంలో స్థానిక ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో టూ వీలర్స్ మెకానిక్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి మెకానిక్‌లకు పనిముట్లను అందజేయాలని, ఆరోగ్యశ్రీ కార్డులు అందించాలని, మెకానిక్ పనిచేసే ప్రతి ఒక్క మెకానిక్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలన్నారు. మెకానిక్‌లకు ప్రమాదవశాత్తూ ఏమైనా జరిగితే వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెకానిక్‌లుగా పనిచేసేవారికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని, మెకానిక్ వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని, బ్యాంకుల ద్వారా మెకానిక్‌లకు లోన్లు మంజూరు చేయించాలని ఆయన కోరారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో మెకానిక్ కమిటీలు ఉన్నాయని మెకానిక్ పనిచేసే వారు ఐకమత్యంగా ఉండి ఒక తాటిపైకి వచ్చి హక్కులు సాధించుకోవాలని ఆయన సూచించారు. అలాగే పత్తికొండ మండల టూ వీలర్స్ వర్కర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా రసూల్, వైస్ ప్రెసిడెంట్ అనిఫ్, సెక్రటరీ విక్రమ్, జనరల్ సెక్రటరీ రమేష్, ట్రెజరర్ జిలాని, ఎగ్జిక్యూటివ్ మెంబర్ మహమ్మద్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టూ వీలర్స్ వర్కర్స్ అసోసియేషన్ సెక్రటరీ ఆదోని గోపాల్, జనరల్ సెక్రటరీ విజయ్ కుమార్, పత్తికొండ పట్టణంలోని మెకానిక్‌లు తదితరులు పాల్గొన్నారు.

## 14 నుంచి
## గ్రంథాలయ వారోత్సవాలు

**ఓర్వకల్, నవంబర్12, ప్రభాతవార్త ;** నన్నూరు గ్రంథాల యంలో ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 55వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి సి. వి. కృష్ణారెడ్డి, ఓర్వకల్ లైబ్రేరియ న్ హనుమాన్ నాయక్ తెలిపారు. ఈ వారోత్స వాల సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వపు, ఆటల పోటీలను నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు వారోత్స వాల ముగింపు రోజున బహుమతు లు ప్రదానం చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## వీఓఏల సమస్యలు
## పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



**ఆదోనిలీగల్, నవంబర్12, ప్రభాతవార్త ;** ఇందిరా క్రాంతి పథకంలో పని చేస్తున్న వీఓఏలకు ఉద్యోగభద్రత కల్పించా లని ఏపీ వైఎస్సార్ క్రాంతి పథకం వీఓఏల యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వీఓఏల యూనియన్ జిల్లా అధ్యక్షులు బసవరాజ్ మాట్లాడారు. గత 24 యేళ్లుగా సంస్థలో పని చేస్తున్నా ఉద్యోగ భద్రత లేదన్నారు. మూడు సంవత్సరాల కాలపరిమితి ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఆయా సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ జిల్లా కార్యదర్శి రంగన్న, గౌరవాధ్యక్షులు మద్దిలేటి, సలహాదారుడు రామలింగప్ప, సహాయ కార్యదర్శి భాస్కర్‌నాయుడు, జిల్లా కోశాధికారి పద్మావతి, వరలక్ష్మి, ఆదోని మండల యూనియన్ అధ్యక్షులు రవికుమార్, ఎమ్మిగనూరు, గొనెగొండ్ల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఉత్సవవిగ్రహంతో ఊరేగింపు



**వెల్దుర్తి, నవంబర్12, ప్రభాతవార్త :** కార్తీకమాసంను పురస్కరించుకొని శనివారం అయ్యప్పస్వామి మాలాధారణ భక్తులు శనివారం అయ్యప్పస్వామి ఉత్స వ విగ్రహాన్ని రథంపై కూర్చొబెటు ్టకొని ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్బంగా జర్నలిస్టుకాలనీలో వెలసిన శ్రీలక్ష్మీవెంకటేశ్వర సద్గురుసాయినాథఅయ్యప్పస్వామి దేవాలయం నుంచి రథంపై స్వామిని కూర్చొబెట్టి ప్రత్యేక విద్యుత్‌దీపాలు, పూల అలంకరణతో భక్తులు పెద్దఎత్తున అయ్యప్పను స్మరిస్తూ పట్టణ పురవీధుల్లో ఊరేగింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వాములు గోపినాథ్‌నాయుడు, రామక్రిష్ణ, మధు, చిరంజీవి, రమేష్ పాల్గొన్నారు.

## కార్తీకమాసంలో బన్నూరు
## తులసమ్మ జ్ఞాపకార్థం వనభోజనం



**మిడుతూరు, నవంబర్12, ప్రభాతవార్త ;** మండల కేంద్రమైన మిడుతూరుకు చెందిన వైకాపా నాయకులు బన్నూరు చంద్రారెడ్డి సతీమణి బన్నూరు తులసమ్మ జ్ఞాపకార్థం పవిత్రమైన మూడో కార్తీక శనివారం సందర్భంగా అన్నదాన వనభోజన కార్యక్రమం జరిగింది. సుంకేసుల చెరుకు చర్ల గ్రామాల మధ్య కొలువైన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో స్వామివారికి భక్తిశ్రద్ధలతో కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉదయం, మధ్యాహ్నం భక్తులకు భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన వందల మంది భక్తులు ముఖ్యంగా మహిళలు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. దీంతో దేవాలయ ఆవరణలో పండగ వాతావరణం కోలాహలం నెలకొంది.

## పగలే వెన్నెల...



పగలే వెలుగుతున్న వీధిదీపాలు

**గోనెగండ్ల నవంబరు 12 ప్రభాతవార్త :** మండల పరిధి లోని అన్నీ గ్రామాల్లో పగలేదో...రాత్రి ఏదో...? తెలియని పరిస్థితుల్లో ఉన్నారు. రాత్రి పూట వెలగాల్సి న వీధి దీపా లు రాత్రి అనక...పగలు అనక నిరంతరం వెలు గుతూ నే....ప్రజా ధనం దుర్వినిమోగం అవుతు న్నా.. .పట్టించు కునే నాదుడే కరువుతున్నారు. పలు ప్రాంతాల్లో వీధి దీపా లు నిర్వాహణ అప్తవ్యస్తంగా మారింది. ప్రతి రోజు సాం యంత్ర చీకటి పడే వెలలో వీది దీపాలు వెలిగించి ఉదయానే ఆరుగంటల కల్లా అర్పివేయాల్సి ఉంటుంది. అయితే వీది దీపాలు నిర్వహించాల్సి న ఉద్యో గులు ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్నారు. దీని వల్ల పగటి పూట కూడా వీది దీపాలు వెలుగుతున్న నిరం తరం వెలుగుతున్నా....సంబంధిత ఉద్యోగులు నిర్లక్ష్యం పట్ల అధికారులు చర్యలు తీసుకొవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఐక్యఉద్యమాలకు సిద్ధం కావాలి

**పగిడ్యాల, నవంబరు 12, ప్రభాతవార్త :** ఐక్యఉద్యమాలకు సిద్ధం కావాలనీ సిఐటియు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె. భాస్కరెడ్డి పిలుపు నిచ్చారు. మండల కేంద్రమైన పగిడ్యాలలో శనివారం సిఐటియు మండల రెండవ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా భాస్కరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాటినుండి పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తుందనీ ధ్వజమెత్తారు. ప్రభుత్వ రంగస్థలప్రైవేటీకరణను అపాలనీ కోరుతూ ఐక్యఉద్యమాలకు కార్మికులు , ఉద్యోగస్తులు ప్రజలంగా పోరాటాలు చేసి కేంద్రప్రభుత్వ, రాష్ట్రప్రభుత్వాల మెడలు వంచడంతోపాటు గద్దె దింపాలనీ భాస్కరెడ్డి అన్నారు. సభ అనంతరం మండ అక్ష్యక్ష కార్యదర్శులుగా రామకృష్ణగౌడు, బాబు, ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శిగా శాలు, మధు, వారితోపాటు 10మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ అయాలు, అశా కార్యకర్తలు, మధ్యాహ్నాభోజన నిర్వాహకులు, వివోఏలు, గ్రామ సేవకులు, అటో కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## మిరప పంటకు
## సాగునీరు అందించిన సాయిబబా



**కౌతాళం, నవంబర్12, ప్రభాతవార్త ;** తుంగభద్ర దిగువ కాలువకు సాగునీరు గత నెల రోజుల నుంచి సరఫరా లేకపోవడంతో మండల పరిధిలోని ఉప్పరహాల్ గ్రామంలోని సాగుచేస్తున్న రైతుల పంటలు ఎండిపోతున్నాయి. రైతులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి కౌతాళం మండల, జిల్లా నాయకుడు సాయిబాబా తన పొలంలోని చెరువులో ఉన్న నీటిని దిగువనున్న 120 ఎకరాల రైతులు నీరు ఉపయోగించుకుని తమ పంటలను కాపాడుకోవాలని తెలపడం జరిగిందన్నారు. చెరువులోని నీటిని ఉపయోగించుకుని ఎండిపోతున్న మిరప, పత్తి, వరి పంటలను నిలబెట్టుకోవడం జరిగిందన్నారు. రైతులకు సాగునీరు అందించిన దూదేకుల సంఘం జిల్లా నాయకులు సాయిబాబాకు రైతులు కృతజ్ఞతలు తెలిపి రుణపడి ఉంటామన్నారు.

## 21న లక్ష దీపోత్సవ కార్యక్రమం

**ఓర్వకల్, నవంబర్12, ప్రభాతవార్త ;** ఈనెల 21వ తేదీన కార్తీకమాసం నాలుగో సోమవారం సందర్భంగా బుగ్గరామేశ్వరస్వామి దేవాలయంలో లక్ష దీపోత్స వ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ గుర్రాల చెన్నారెడ్డి, ఆలయ ప్రదాన అర్చకులు కల్లె లక్ష్మీనారాయణశర్మ తెలిపారు. సాయంత్రం 5 గంటలకు కార్తీక లక్ష దీపోత్స వం ఉంటుందని, భక్తులు విరివిగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాత్రి 7 గంటలకు ఉచిత ప్రసాద వితరణ చేపడతామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, పొదుపు ఐక్య సంఘం గౌరవ సలహాదారులు విజయభారతి, ఓర్వకల్ జెడ్పీటీసీ రంగనాథగౌడ్, ఎంపీపీ తిప్పన్న, కాల్వ ఎంపీటీసీ యస్. నాగిరెడ్డి తదితరులు పాల్గొంటారన్నారు.

## జగనన్న ఇల్లు పేదలందరికి కన్నీళ్లు



జగనన్న కాలనీలను పరిశీలిస్తున్న జనసేన పార్టీ నాయకులు

**కర్నూలు విద్య, నవంబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అదేశాల మేరకు జరుగుతున్న జగనన్న ఇల్లు పేదలందరికి కన్నీళ్లు అనే కార్యక్రమంలో భాగంగా శనివారం కర్నూలు జిల్లా పాణ్యం నియోజకవర్గ పరిధిలో రుద్రవరం, నన్నూరు, ఉలిందకొండ, తడకనపల్లె, జగన్నాథ గట్టు, ఓర్వకల్లు, ఉశేనాపురంలో చింతా సురేష్‌బాబు జగనన్న కాలనీలను సందర్శించారు. ఈసందర ్భంగా సురేష్‌బాబు మాట్లాడుతూ జగనన్న కాలనీలపై జరుగుతున్న నిలువుదోపిడిని మేము సందర్శించి సోషల్ అడిట్ ద్వారా ప్రజలకు తెలియజేస్తామన్నారు. జగన్‌రెడ్డి ఏ కాలనీలో ఎన్ని ఇళ్లు పూర్తిచేశారు, ఎటువంటి మౌలిక వసతులు సమకూర్చారు అని ధ్వజమెత్తారు. ప్రజలను మభ్యపెట్టె మాటలను తమ మంత్రులతో చెప్పిస్తు జగన్‌రెడ్డి పబ్బం గడుపుతున్నారని మండిపడ్డారు. ఈకార్యక్రమంలో నాయకులు మంజునాథ్, సుధాకర్, బజారి, షబ్బీర్, సతీష్, నవీన్‌రెడ్డి, రాంబాబు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడియేషన్
## మంజూరు చేయాలి-ఏపియుడబ్ల్యూజె

--ఏపియుడబ్ల్యూజె వెల్దుర్తి మండల నూతన కార్యవర్గం ఎన్నిక

**వెల్దుర్తి, నవంబర్12, ప్రభాతవార్త :** అర్హులైన జర్నలిస్టులందరికి ప్రభుత్వం అక్రిడియేషన్ మంజూరు చేయాలని ఏపియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు నాగరాజుగౌడ్ డిమాండ్ చేశారు. స్థానిక ఎంపిడిఓ కారా ్యలయ సమావేశ భవనంలో శనివారం ఆ యూనియన్ జిల్లాకార్యవర్గ సభ్యులు వి. చిరంజీవి అధ్యక్షతన వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలాల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి నాగరాజుగౌడ్‌తో పాటు ఐజెయు నాయకులు కొండప్ప, నాగరాజు, జిలా ్ల యూనియన్ నాయకులు నాగరాజుగౌడ్, శ్రీనివాసగౌడ్, ఉపాధ్యక్షులు రాజేష్‌లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఏపియుడబ్లూ ్యజె వెల్దుర్తి మండల గౌరవ అధ్యక్షులు యార్లపాటి శ్రీధర్‌శర్మ, మండల అధ్యక్షులు షేక్. అమీర్, ఉపాధ్యక్షులు నాగరాజు, హనుమంతు, మారెన్న, ప్రధానకార్యదర్శి ఓమేంద్రబాబు, సహాయకార్యదర్శులు చిన్న, నరేష్, కోశాధికారి నజీర్, కార్యవర్గసభ్యులు రాజశేఖర్, దస్తు, అశోక్, అంజి, హరిక్రిష్ణ, లీగల్ అడ్వయిజ ర్‌గా న్యాయవాది షేక్షావలిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా క్రిష్ణగిరి మండల గౌరవఅధ్యక్షులు లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షులు రాజు, ఉపాధ్యక్షులు అనంతయ్య, ప్రధానకార్యదర్శి రఫి, సహాయ కార్యదర్శి రహిమాన్‌బాష, కోశాధికారి నాగయ్య, కార్యవర్గ సభ్యులు నాయుడు, సంజీవరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లానాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులకు విద్య, ఆరోగ్యం, భీమా కల్పించేందుకు ప్రభుత్వంపై ఏపియుడబ్ల్యూజె పోరాటం చేస్తుందన్నారు. హెల్త్‌కార్డ్సు , ఇన్సూరెన్స్‌ను ప్రతి ఒక్కరు చేయించుకోవాలని సూచించారు. జర్నలిస్టులపై దాడులు జరుగకుండా ప్రత్యేక చట్ ్టం తీసుకురావాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలాల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాక్షన్ గ్రామ నాయకులను
## రాజీ చేసిన వెల్దుర్తి పోలీసులు
### - వెల్దుర్తి మండలంలో దాదాపు 100 కేసులు రాజీ పరిష్కారం

**వెల్దుర్తి, నవంబర్12, ప్రభాతవార్త :** మండలంలోని ఫ్యాక్షన్ గ్రామాల్లో ఒకటైన మల్లెపల్లి గ్రామనాయకులైన అనంతరెడ్డి, రమణారెడ్డి వరా ్గలను శనివారం వెల్దుర్తి సిఐ యుగంధర్, ఎస్సై రాంమోహన్‌రెడ్డి అవగాహన కల్పించి రాజీ చేశారు. వీరికి సంబంధించిన 5 కేసులను డోన కోర్టులో రాజీ అయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కక్ష్యలు కార్పణ్యాలు పెంచుకొని పోకుండా రాజీ మార్గంలో పయనిస్తే అదే నీకు రాజ మార్గం అవుతుందన్నారు. మండలంలో దాదాపు 100 కేసులు మెగాలోక్‌ఆదాలత్‌లో భాగంగా పిర్యాది, ముద్దాయిలు రాజీ అయ్యారన్నారు.



## అన్‌లైన్ విధానం, పన్నుల లావాదేవిలు విద్యార్థులకు అవగాహన కల్పించాలి



ఇన్‌కం ట్యాక్స్ ఇన్‌స్పెక్టరు రమణరావును సన్మానిస్తు_న్న దృశ్యం

**నంద్యాల విద్య, నవంబరు 12, ప్రభాతవార్త:** అస్తుల సంపాదనలో క్రయ విక్రయాల ప్రస్తుత అధునిక సమాజంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని విద్యా ర్థులకు పన్నుల చెల్లింపుల లావాదేవిల విషయాలను అవగాహన కల్పించుకోవాలని ఇన్‌కం ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ కెవి రమణరావు పేర్కొన్నారు. శనివారం స్థానిక శ్రీరామకృష్ణ డిగ్రీ, పిజి కళాశాలలో ఆదాయ వనరులు, పన్నులు అనే అంశంపై విద్యార్థులకు శ్రీ రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డా.జి.రామకృష్ణారెడ్డి, అధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల డైరెక్టరు హేమంత్‌రెడ్డి, కామర్స్ డిపార్టుమెంట్ హేడ్ డా.పుల్లయ్య, ప్రిన్సిపాల్ డా.కెవివి సుబ్బయ్యలు పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు బిజినెస్ మరియు మేనేజ్‌మెంటు విధానాల గురించి రూపకల్పన చేసిన సదస్సును ఆదాయ వనరుల విధానాన్ని, ఆదాయ పన్నుల చట్టాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు అవసరమైన గ్రంధాలను క్షుణ్ణంగా చదువుకొని అవగాహన చేసుకోవాలని సూచించారు. సరైన అవగాహన లేకపోవతే పన్నుల చెల్లింపులో అవకతవకలు జరుగుతాయని బిజినెస్ మేనేజ్‌మెంటుపై విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆదాయ వ్యయాలపై ఉన్న పలు అంశాలను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బిజినెస్‌మెంట్ మేనేజ్‌మెంటులో చట్టాల గురించి తెలుసుకోవడం జీవితంలో ఎంతోముఖ్యమైన అంశమని వారు పేర్కొన్నారు. సమావేశంలో విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

### - ప్రభుత్వ నిరంకుశ వైఖరీ వీడనాడాలి - ఎస్టీయు రాష్ట్ర నాయకులు



జిల్లా ఎస్పీకి వినతిపత్రం ఇస్తున్న రాష్ట్ర నాయకులు

**నంద్యాల విద్య, నవంబరు 12, ప్రభాతవార్త:** ఉద్యమాలను అణచివేయాలని చూసే ఉద్వేత్తున ఎగిసిపడతారని తప్పు చేయనప్పటికి ఉపాధ్యాయులపై తప్పుడు సెక్షన్లతో కేసులు నమోదుచేశారని వారిపై వెంటనే కేసులు ఎత్తివేయాలని ఎస్టీయు జిల్లా సహాధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు గోపాలకృష్ణలు డిమాండ్‌చేశారు. ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అజాంబేగ్, మౌలాలిల అధ్వర్యంలో జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డిని కలిసి కేసులు ఎత్తివేయాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ సిపిఎస్ రద్దుకోరుతూ ఉపాధ్యాయులు ఉద్యమానికి పిలుపునిచ్చిన సందర్బంలో ఉద్యమాన్ని అణిచివేసే భాగంగా ప్రభుత్వం అక్రమకేసులు బనాయించిందని వారు పేర్కొన్నారు. కోవెలకుంట్ల, నందికోట్కూరు తదితర ప్రాంతాల్లో ఉపాధ్యాయులపై సెక్షన్లు 143, 342, 511, 120బి వంటి భయంకరమైన సెక్షన్లు ఉపాధ్యాయులపై పెట్టారని వీటి వల్ల వారి కుటుంబాలు మానసిక వేదనకు గురవుతున్నారని తెలిపారు. తప్పుచేయని ఉపాధ్యాయులపై ఉగ్రవాదుల మాదిరిగా కేసులు నమోదుచేయడం తగదన్నారు. ఉపాధ్యాయుల అత్మగౌరవానికి భంగం కలుగుతుందన్నారు. ఈప్రభుత్వం కావాలని ఎన్నికల్లో మాతోపాటు మా కుటుంబ సభ్యులు స్నేహితులు, బంధువులు అందరం తెచ్చుకున్నామని ఉపాధ్యాయుల హక్కులను హరించివేయడం ఈ ప్రభుత్వానికి తగదన్నారు. స్వాతంత్ర పూర్వం నుంచి ఎన్నో ఉద్యమాలు చేశారని ఈప్రభుత ్వం సంఘ నాయకులను భయబ్రాంతులకుగురిచేయడం అవేదన కలిగిస్తుందన్నారు. ఎస్పీ స్పందించి అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అమీర్, సీనియర్ నాయకులు సుబ్బయ్య, నరసింహారవు, శ్రీనివాసరావు, గురునాధ్‌లు పాల్గొన్నారు.

## బోగస్ ఓటర్లను తొలగించాలి - లేదా ఉద్యమిస్తాం



**నంద్యాల విద్య, నవంబరు 12, ప్రభాతవార్త:** జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల హడావిడి మొదలైంది. ఎన్నికలు 2023 మార్చిలో నిర్వహిం చేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు కార్యక్రమం మొదటి విడతగా నవంబరు 7వ తేదిన ముగిసింది. దీనిలో అనేక బోగస్ ఓటర్లు ఉన్నారని వారిని వెంటనే తొలగించాలని లేనిచో జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని ఎస్టీయుజిల్లా ప్రధాన కార్యదర్శి మౌలాలి పేర్కొన్నా రు. శనివారం ఎస్టీయు జిల్లా కార్యాలయం లో ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పశ్చిమ రాయలసీమ శాసన మండలి ఎన్నికల ఓటర్ల నమోదు కార్యక్రమంలో భారీగా ఓటర్లు నమోదుచేశారని ఇది ఎన్నికలను ప్రభావితం చేస్తుందని పేర్కొన్నారు. కొంతమంది అధికారులు ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహారిస్తు బోగస్ ఓటర్ల కోసం దొంగ సర్టిఫికెట్లు ఇస్తున్నారని అరోపించారు. సమావేశంలో ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ, సాంకేతిక కన్వీనర్ నాగేంద్రకుమార్, అఫీస్ ఇన్‌చార్జీ సుబ్బయ్య, సీనియర్ నాయకులు నరసింహారావు, శ్రీనివాసరావు, తిరుపతయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అనాధలను అదుకోవడంలో ముందంజలో ఉండాలి - అసిస్టెంటు కమిషనరు



**నంద్యాల హాస్పటల్, నవంబ రు 12, ప్రభాతవార్త:** జిల్లాలో మున్సిపల్ కార్పొరేషన్ అధ్వ ర్యంలో నిర్వహిస్తున్న అనాధ నిర్వాసితుల వృద్దుల అశ్రమం లో పేదలకు శనివారం సహా య కార్యక్రమాలు చేపట్టారు. మున్సిపల్ అసిసె ంటు కమిషన రు వెంకటదాసుతో కలిసి సాఫ్ట్‌వేర్ ఇంజనీరు తన తండ్రి రామయ్య జ్ఞాపకార్థం పేదలకు, వృద్దులకు సహాయాన్ని చేశారు. బిసి సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వేణుగోపాల్‌నా యుడు అధ్యక్షతన ఈకార్యక్రమం జరిగింది. ఈసందర బ్ంగా వారు మాట్లాడుతూ అనాధలను, వృద్దులను ఏవరేకాని కించపరిచి మాట్లాడినా వారిని చట్టరీత్యా శిక్షకు అర్హులన్నారు. జీవితం చరమాంకంలో ఉన్న వృద్దుల పట్ల తమ పిల్లలు బాగ చుసుకోవాలని వారు కోరారు. భవిష్య త్తులో ఈ అనాధ అశ్రమాలు పెరగకుండా తల్లిదండ్రులు తమ పిల్లలు ఇంటివద్దే ఉంచి చుసుకో వాలని వారికి సహాయం చేసే దేవుడు మీకు కూడ సహాయం చేస్తారని సూచించారు. వృద్దాశ్ర మంలోని వృద్దులందరికి దుప్పట్లను పంచిపెట్టారు. సమావేశంలో సంఘాలు పాల్గొన్నాయి.

## చైతన్య యూత్ ఆధ్వర్యంలో శ్రమదానం

**గూడూరు, నవంబర్ 12 (ప్రభాతవార్త) :** గూడూరు నగర పంచాయతీలో శనివారం చైతన్య యూత్ ఆధ్వర్యంలో శ్రమ దానం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయం నుంచి 108 వాహనం పోవుటకు రహదారి గుంతల మయంగా మారింది. దీంతో ఈ మార్గాన అత్యవసర సమయంలో ఇక్కడి నుంచి వెళ్లే 108 వాహనానికి ఇబ్బంది ఏర్పడుతుంది. ఈ సమస్యపై యూత్ సభ్యులు స్పందించి అనువైన రోడ్డు ఏర్పాటుకు ముందుకు వచ్చారు. యువకులంతా రోడ్డు అనువైన రోడ్డు వేసేందుకు స్వచ్ఛందంగా శ్రమించారు. దీంతో 108వాహనం పోయ్యేందుకు అనువైన మార్గం సుగమం అయ్యింది. ఈ చైతన్య యూత సంఘం అధ్యక్షుడు ఎల్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గూడూరు పట్టణంలో గత 35 ఏళ్ల నుంచి శ్రమ దాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, యూత్ సభ్యుల సహకారంతో వేసివి కాలంలో చలి వేంద్రాలు, గ్రామీణ క్రీడలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో చైతన్య యూత్ సభ్యులు క్రిష్ణమనోహర్, ఆచారి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభాతవార్తలకు స్పందించిన

## అనంతపురం మున్సిపల్ అర్డీ

### - నివేదికలు అందజేయాలని అదేశాలు

**నంద్యాల, నవంబరు 12, ప్రభాతవార్త:** నంద్యాల మున్సిపాలిటి పరిధిలో గత 5 నెలలుగా అనేక సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ప్రతిపక్షాలు సైతం మున్సిపాలిటిలో అవినీతి చోటుచేసుకుంటుందని గగ్గొలుపెడుతున్నారు. అయినా అధికారుల్లో మార్పు రాకపోవడం విశేషం. గత కొద్దిరోజులుగా ప్రభాతవార్తలో మున్సిపాలిటిలోని జరిగిన సంఘటనలపై కథనాలు ప్రచురితమయ్యాయి. "సచివాలయాల్లో ప్రతిపనికి ఒకరేటు, సిటిజన్ చార్టర్ పాటించని ఉద్యోగులు" "ఎల్ఇడి బల్బు బిల్లుల్లో ఓ ఇంజనీరింగ్ అధికారి చేతివాటం, రూ.1.16 కోట్ల బిల్లులు మాఫిచేసేయ త్నం", "కుక్కల అపరేషన్‌కు రూ.19.18 లక్షల ఖర్చు, కాకిలెక్కలతో ఓ అధికారికి భారీ ముడుపులు" అన్నవార్తలకు అనంతపురం మున్సిపాలిటి రీజినల్ డైరెక్టరు ఎంవి ఎస్ఎస్ మూర్తి స్పందించారు. మున్సిపాలిటిలో జరుగుతున్న పలు కథనాలపై ఆయన ప్రత్యేక దృష్టిపెట్టడం విశేషం. ఈవార్తలకు వెంటనే నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారికి ఉత్తర్వులు జారీచేశారు. వచ్చిన కథనాలపై నివేదికను ఇవ్వాలని అదేశించారు. కార్యాలయాల్లో అవినీతికి అస్కారం లేకుండా అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఇలాంటి కథనాలు తిరిగి ప్రచురితం కాకుండా కార్యాలయంలోని అధికారులు, సిబ్బందికి ప్రత్యేక సూచనలు ఇస్తామని తెలిపారు.

## ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా విభజన హామీలను అమలు చేయాలి

### - ప్రభుత్వ రంగాన్ని ప్రయివేట్ సంస్థలకు అమ్మే విధానాన్ని విరమించుకోవాలి

### - సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బి.నాగన్న




అందోళన చేస్తున్న సీపీఎం నాయకులు

**ఓర్వకల్, నవంబర్12, ప్రభాతవార్త ;** మోడీ గో బ్యాక్ అంటూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఓర్వకల్ బస్టాండులో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమం సీపీఎం మండల నాయకులు చంద్రబాబునాయుడు అధ్యక్షతన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బి.నాగన్న, మండల నాయకులు మధుసూదన్, చాంద్‌బాషాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పిస్తానని, అది ఐదు సంవత్సరాలు కాదు పది సంవత్సరాలు వరకు కొనసాగిస్తామని, వెనకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని, విశ్వవిద్యాలయాల నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది సంవత్సరాలు అయినా ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించలేదని వారు విమర్శించారు. అలాగే విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని పోరాడి బలిదానాలతో సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రయివేట్ కంపెనీ వారికి కారు చౌకగా కట్టబెట్టడానికి పూనుకున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్ర రాష్ట్రానికి మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి ఆంధ్ర ప్రజలను మోసం చేసిన ప్రధాని నరేంద్రమోదీకి ఆంధ్ర రాష్ట్రంలో పర్యటించే హక్కు లేదన్నారు. ఇప్పటికైనా ప్రధాని ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేంద్రీయ విశ్వవిద్యాలయ నిర్మాణానికి నిధులు ఇవ్వాలని, విశాఖ ఉక్కును ప్రయివేటీకరించకుండా ప్రభుత్వ ఆధీనంలోనే నడిపించేందుకు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నాయకులు శివకుమార్, ధనుంజయుడు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకుల్లో చైతన్య పరిచేందుకు వాల్మీకి కార్తీకవన భోజనం

**ఎమ్మిగనూరు నవంబరు 12 ప్రభాతవార్త :** వాల్మీకులను చైతన్య పరిచేందుకు వాల్మీకి కార్తీకవన భోజనాలను ప్రారంభించినట్లు వాల్మీకి కార్తీకవన భోజన సమితి నిర్వాహకులు తెలిపారు. శనివారం జోగులాంబ దేవి ఆలయ ప్రాంగణంలో వాల్మీకి కార్తీకవన భోజనసమితి నిర్వాహకులు విసి.వెంకటేష్, బిఆర్ కు రామకృష్ణ, కృష్ణమూర్తి, రాఘవన్, విసిఆర్ కొండయ్య, మల్లయ్య, వాల్మీకి శంకరయ్య, ఉసేని, ముని, పుండుకుర రంగన్న, హాలహర్వి యాపిలయ్యల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వాల్మీకి కార్తీకవన భోజన సమ్మేళన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన ఆదివారం పట్టణంలోని వీవర్స్ కాలనీ గ్రౌండ్‌లో గ్లోబల్ ఇండన్ స్కూల్ నందు కార్తీకవన భోజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఉదయం 9గంటలకు ఉసిరి చెట్టు పూజ, గోపూజ, 10 గంటలకు పరిచయ కార్యక్రమం, ఆర్టిస్ట్ మిమిక్రీ కార్యక్రమం, మధ్యాహ్నం 2గంటలకు పిల్లలకు, మహిళలకు ఆటలు పోటీలు తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈకార్యక్రమంలో లక్ష్మయ్య, రంగస్వామి, తిమ్మారెడ్డి, బీటీ లక్ష్మన్న, రాజ్‌కుమార్‌నాయుడు, యల్లం బీడు లక్ష్మన్న, టీచర్ నరసింహులు, నారాయణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

### వార్త ఎఫెక్ట్

## చేతిపంపు బోరుకు మరమ్మతులు చేసిన అధికారులు



**వత్తికొండ, నవంబర్12, ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలో పాత శివాలయం దగ్గర ఉన్న చేతిపంపు బోరుకు అధికారులు మరమ్మతులు చేశారు. ఇటీవల ఆ బోరుకు దిక్కెవ్వరు అనే శీర్షికను ప్రభాతవార్త లో కథనం ప్రచురితమైన విషయం పాఠకులకు విదితమే. దీంతో అధికారులు చేతిపంపు బోరుకు శనివారం మరమ్మతులు చేపట్టి కాలనీవాసులకు నీటి సౌకర్యం కల్పించారు. చేతిపంపు బోరు పనిచేయకపోవడంతో కాలనీ వాసులు నీళ్లు లేక ఇబ్బందిపడుతున్న విషయాన్ని దినపత్రికలో ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకుపోయిన ప్రభాతవార్తకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల

**కోడుమూరు, నవంబర్ 12 (ప్రభాతవార్త) :** 2021 -22 ఆర్థిక సంఘం కింద మండలానికి రూ.12.27 లక్షలు విడుదల అయినట్లు కోడుమూరు మండల అభివృద్ధి అధికారి చంద్రశేఖర్ తెలిపారు. వీటితో సి.సి రోడ్లు, మురికి కాల్వలు, అంగన్‌వాడీ భవన నిర్మాణాలకు ఖర్చు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అంతే గాక టైడ్ గ్రాంట్స్ కింద రూ.18.27 లక్షలు విడుదలయ్యావన్నారు. ఈ నిధులతో మంచి నీటి పథకాలకు పైపు లైన్ ఏర్పాటు, శానిటేషన్ పనులు చేయనున్నామన్నారు. ఈ నెల 18వ తేదిన జరిగే మండల సర్వసభ్య సమావేశంలో హాజరయ్యే కోరం సభ్యులకు వివరించి నిధులను ఆయా గ్రామాల వారికి మంజూరు చేస్తామని వివరించారు.

## వడ్డెర కులాన్ని ఎస్టీజాబితాలో చేర్చండి



**నంద్యాల హాస్పటల్, నవంబరు 12, ప్రభాతవార్త:** బహుజన సంక్షేమ సమితి అధ్వర్యంలో వడ్డెర కమ్యూనిటి ఎస్టీ సాధనకు చేస్తున్యన నిరాహారదీక్ష చివరి రోజు శనివారం ముగిసింది. రా ష్ట్ర అధ్యక్షులు మంజుల సుబ్బరాయుడు, అఖిల భారత మానవ హక్కుల సంస్థ ఈగల్ (ఐ) జాతీయ కార్యదర్శి వడ్డె గోపాల్, కాంగ్రెస్ పార్టీ బిసిసెల్ చైర్మన్ యాళ్లూరి వెంకటేశ్వర్లు, సంపంగి రామకృష్ణలు నిరాహారదీక్షను విరమింపచేశారు. రాజకీయ పార్టీల మనుగడ కోసం వడ్డెర కులాన్ని ఓటుబ్యాంకుగా చూడవద్దని వచ్చే ఎన్నికల్లో మా కులాన్ని ఏవరైతే ఎస్టీజాబితాలో చేరుస్తారో వారి గెలుపుకు కృషిచేస్తామన్నారు. అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో వడ్డెర జాతికి ఎస్టీ హక్కు లభిస్తుందని వారు అకాంక్షించారు. విద్యావిధానానికి ఉద్యోగానికి, రాజకీయాలకు, ఆర్థికరంగానికి మా కులం వెనకబడిపోయిందని ప్రస్తుతం బిసి ఎలో ఉండడం వల్ల అనేక అవకాశాలు కోల్పోతున్నామని అవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పాలకులు ఎన్నికల మ్యానిఫెస్టోలో వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేరుస్తామని చెబుతున్నారే గానీ చేర్చడం లేదని పేర్కొన్నారు. మా ఓట్లు అవసరమైతే ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో చల్లా వెంకటేశ్వర్లు, మంజుల నాగేశ్వర్‌రావు, బత్తుల వాసు, సంపంగి గోవర్ధన్, సైదాపురం రమణ, అల్లుగుండు నారాయణస్వామి, వడ్డె మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## బెస్త కార్పొరేషన్ నిధులు కేటాయించాలి

### - ఉమ్మడి జిల్లాలో రిలే నిరాహార దీక్ష




**కర్నూలు న్యూసిటి, నవంబరు 12, ప్రభాతవార్త:** బెస్త కార్పొరేషన్‌కు వెంటనే నిధులు కేటాయించాలని సుభాస్ చంద్రబోష్ డిమాండ్ చేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి పాలన మూడున్నర సంవత ్సరాలు దాటుతున్నా ఇంతవరకు బెస్త కార్పొరేషన్‌కు ఒక్కపైసా నిధులు మంజూరు చేయకపోవడం చూస్తే బెస్తలపై రాష్ట్ర ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ది వుందో అర్థమవుతుందన్నారు. బెస్త స్వయం ఉపాధి అభివృద్ది అడుగులు వేయకపోగా బెస్త కార్పొరేషన్ ఏర్పాటుచేశామని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ బెస్త నాయకులు ఈకార్పొరేషన్ వలన బెస్తలకు ఏమి జరిగిందో చెప్పాలని వైసీపీ నాయకులకు సూటిగా ప్రశ్నిస్తున్నామన్నారు. టిడిపి పోల్యూట్ బ్యూరో సభ్యులు బిసి సెల్ అధ్యక్షులు కొల్లు రవీంధ్ర సూచన మేరకు బెస్త సాధికార రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్ అధ్వర్యంలో అన్ని ఉమ్మడి జిల్లాల్లో బెస్త కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలని లేని పక్షంలో రిలే నిరాహారదీక్ష చేస్తామని జగన్‌మో హన్‌రెడ్డి ప్రభుత్వం స్పందించి నిధులు కేటాయించేవరకు ఉద్యమాలు చేస్తునే ఉంటామని తెలిపారు. సమావేశంలో ఆర్ శ్రీనివాసులు, టిడిపి సాధికార కమిటీ సభ్యులు జి వెంకటరమణయ్య, టిడిపి బెస్త రాష్ట్ర నాయకులు పిజి వెంకటేశ్వ ర్లు, టిడిపి బెస్త సాధికార కమిటీ జిల్లా అధ్యక్షులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న మోడిని గద్దెదించాలి - కెవిపిఎస్



**పగిడ్యాల, నవంబరు 12,ప్రభాతార్త :** ప్రజావ్యతిరేక విధానాలను అవలంభి స్తున్న ప్రధాని మోడిని గద్దె దించాలనీ కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు రంగమ్మ, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షురాలు గంధం ఉశేనమ్మ అన్నారు. శనివారం మండల కేంద్రమైన పగిడ్యాలలో కెవిపిఎస్ సమావేశం జరిగింది. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో మహిళలపై లంగికదాడులు, అత్యాచా రాలు, హత్యలు కొనసాగుతున్నాయన్నారు. అదేవిధంగా కులవివక్షత, దాడులు విపరీతంగాజరుగుతున్నా పట్టించుకునేనాథుడు లేడన్నారు. మండుతున్న ధరలు అకాంశాన్ని అంటుతున్నాయనీ, వీటిని బట్టి చూస్తే మోడి ప్రజావ్యతిరేక విధా నాలు అవలంభిస్తున్నాడనీకి నిదర్శనమన్నారు. మోడిని రాన్ను ఎన్నికల్లో గద్దెదిం చాల్సి న అవసరం ఎంతైనావుందన్నారు. ఈ కార్యక్రమంలో డప్పుకళాకా రులస ంఘం నాయకులు నాగేశ్వరరావు, మూగెన్న, రాముడు, కెవిపిఎస్ నాయకులు వెంకటేశ్వర్లు, నల్లారెడ్డి, లక్ష్మిదేవి, రమణమ్మ, తదితరులుపాల్గొన్నారు.

## యాదవులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి



**నందికొట్కూరు, నవంబర్ 12, ప్రభాతవార్త:** యాదవులు ఆర్థిక, విద్య, రాజకీయంగా ఎదగవలసిన అవసరం ఉందని యాదవ సంఘం నాయకులు పిలుపు నిచ్చారు. శనివారం స్తానిక చాముండి పంక్షన్‌హాలులో ఉసిరిక చెట్టు వద్ద ప్రత్యేక పూజలు చేసి అనంతరం జ్యోతి ప్రజ్వలన, శ్రీకృష్ణునికి పూజలు చేసి కార్తీక వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతు యాదవులు అన్ని రంగాలలో వెనుబడి ఉన్నారని అందరు సమైఖ్యంగా ఉండి ఉన్నత స్థాయిలో నిలిచేందుకు కలిసి రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు బాస్కర్‌యాదవ్, తిరుపాలుయాదవ్, క్రిష్ణయాదవ్, రంగస్వామియాదవ్, కొత్తపల్లి సర్పంచ్ మోహాన్‌యాదవ్, వై.డి.ఆర్.స్వామి, వివిధ గ్రామాల నుండి వచ్చిన యాదవులు పాల్గొన్నారు.

## పేద బడుబలహీన వర్గాల అర్ధికాబివృద్దే సియం లక్ష్యం : యంయల్ఎ కాటసాని

**ఎగ్గోని,ముచ్చలపురి(కోవెలకుంట్ల)నవంబరు 12,ప్రభాతవార్త :** పేద బడు బలహీన వర్గాల అర్థికాబివృద్దే ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అంతిమ లక్ష్యమని యంయల్ఎ కాటసానిరామిరెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా శనివారము నియోజక వర్గంలోని సంజామల మండలంలోని ఎగ్గోని ముచ్చలపురి, కొత్తపేట గ్రామాల్లో నిర్వహించారు. ఈసందర్బముగా మూడు గ్రామాల్లో రైతులు కాటసానిని ఎడ్ల బండిని ఎక్కించి ఎరువాక చేపట్టారు. బండి వెనుక బండి 16 బండ్లు కట్టి అనే నినాదము మాదిరిగా కోస్తా ప్రాంతాల్లోని ఎడ్ల బండిలాగా తయారు చేసి ఎరువాక చేసే విదముగా అయనను ఎడ్ల బండిపై ఎక్కించి బారీగా ఊరేగించారు. అనంతరము అయన ప్రతి తలుపుతట్టు ప్రభుత్వం చేస్తున్న చేసిన సంక్షేమ పలాలను వివరిస్తు ముందుకు సాగారు. మూడు గ్రామాల్లో కాటసానికి ప్రజలు బ్రహ్మరథము పట్టారు. ఏ ఇంటికి వెళ్లిన అయనకు ఘన స్వాగతము పలికారు. ఈ సందర ్బముగా అయన అక్కడి రైతులను,ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మన కోసం మన ముఖ్యమంత్రి పడుతున ్న కష్టము చెప్పలేనిదని చెప్పారు. అయన నిత్యము ప్రజలకు కోసం తపిస్తున్నారు. ఒక్క నిమిషము కూడా తీరిక లేకుండా ప్రజల కోసం అలోచిస్తు రాష్ట్రంలో ఏమి చేస్తే ప్రజలు బాగుపడాతారు ఏ విదముగా వీరికి ఉపాది కల్పించాలని నిత్యము తపన పడు తున్నాడని చెప్పారు. ముఖ్యంగా రాష్ట్రంలో ఉన్ని ప్రాంతాలు బాగుపడాలని అన్ని జిల్లాలు అర్థికంగా ముందుకు సాగాలని అందు కోసం ఏమి చేయాలనే తపనలో నిత్యము అలోచిస్తున్నాడని చెప్పారు. నిరుద్యోగ సమస్యను తీర్చి చదువుకున్న ప్రతి విద్యార్థికి ఉద్యోగము కల్పించే లక్ష్యముతో ముందుకు సాగుతున్నారని చెప్పారు. ముఖ్యంగా పేద బడు బలహీన వర్గాల పిల్లలు చదువుని మంచి భవిషత్తులో ఉంటే చూడాలనే లక్ష్యంలో ఉన్నారని చెప్పారు. అందుకే మీ పిల్లలందరికి ఇంగ్లీసు మీడియం ఏర్పాటు చేశాడని చెప్పారు. మీరు కష్ట పడకుండా మీ పిల్లలు బడికి పంపడానికి ఇబ్బందులు పడకూడదని మీ పిల్లలకు అమ్మ వడి మంజూరు చేస్తున్నారని చెప్పారు.అలాగే చిన్న సన్నకారులురైతులు పొలాల సాగుకు రైతుభరోసా ఏర్పాట్లు చేసి మీ భ్యాంకు ఖాతాలో ఏటా ఖరీప్ ,రబీ పంటల సాగు డబ్బులు వేస్తున్నాడని చెప్పారు. ఇంత చేసిన ప్రతిపక్షాలు అయనను విమర్శిస్తున్నాయని చెప్పారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు గుండం సూర్యప్రకాశ్‌రెడ్డి మండల ఉపాద్యాక్షులు చినబాబు, ఎగ్గోని వైసిపి నాయకులు అన్ని శాఖల అదికారులు పాల్గొన్నారు.



సంక్షేమ పలాలు అందించి పుస్తకాన్ని రైతులకు చూపిస్తున్న కాటసాని



యంయల్ఎను ఎడ్ల బండిపై ఊరేగిస్తున్న రైతులు

## నిత్యన్నదాన వితరణ పథకంనకు దాతలు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్12,ప్రభాతవార్త :** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆద్వార్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణ పథకానికి నంద్యాల వాస్తవ్యులు ఇ.వి బాస్కర్‌రెడ్డి దంపతులు రూ.1,00,000/-లను మరియు తిరుపతి వాస్తవ్యులు కె.జగదీశ్వర్ దంపతులు రూ.1,00,000/-లను మరియు గుంటూరు వాస్తవ్యులు వెనుకూరి కోటిరెడ్డి దంపతులు రూ.1,01,000.00/-లను ముగ్గురు దాతలు శ్రీశైలంకు చేరుకోని నిత్యన్నదానంకు విడివిడిగా విరాళంను పర్యవేక్షకులు రవికుమార్‌కు, వెంకటేశ్వర్లుకు దాతలు శనివారంనాడు విరాళమును అందజేసారు.ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం విరాళం అందజేసారు.తదుపరి దాతను శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసారు.

## వైద్యులు తమ వైద్య విజ్ఞానాన్ని నిరంతరం పెంచుకోవాలి

- నంద్యాల్లో రాష్ట్ర వైద్యవిజ్ఞానిక సదస్సు
- వైద్య విశ్వవిద్యాలయ ఉపకులపతి డా.శ్యాంప్రసాద్



జ్యోతిప్రజల్వన చేస్తున్న డా.వైయస్ఆర్ యూనివర్శిటి ఉపకులపతి

**నంద్యాల, నవంబరు 12, ప్రభాతవార్త:** వైద్యరంగంలో నిరంతరం మార్పులు సంబవిస్తుంటాయని అందుకు అనుగుణంగా వైద్యులు తమ పరిజ్ఞానాన్ని నిత ్యం పెంచుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉందని డా.వైయస్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి అచార్య డా.శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఓ ఫక్షన్‌హాల్‌లో రాష్ట్ర ఇండియన్‌మెడికల్ అసోసియేషన్ 7వ రా ష్ట్రస్థాయి వైజ్ఞానిక సదస్సు ప్రారంభించారు. రాష్ట్ర ఐఎంఎ అధ్యక్షులుగా ఎన్నికైన నంద్యాలకు చెందిన డా.గుర్రాల రవికృష్ణ ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించారు. వైద్యుల నిరంతరం అప్రమత్తతతో తమ విజ్ఞానాన్ని పెంచుకుంటున్నారని వివిధ రంగాలోల నిష్ణా తులున్నారని పేర్కొన్నారు. దేవుడి తరువాత దేవుడంతటివారు వైద్యులంటారని అందుకు ప్రజలకు సేవ చేయాల్సి న బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు. ఈసదస్సులో 27 మంది వివిధ వైద్య నిపుణులు వివిధ అంశాలపై ప్రసంగిస్తారని పేర్కొన్నారు. వైద్యులు నిరంతరం పనిచేసే వ్యక్తులని సమాజంలో వారికి ఉన్నతస్థానం ఉందని పేర్కొన్నారు. ఇలాంటి సదస్సులు వైద్యులకు ఎంతగానో ఉపకరిస్తాయని నంద్యాలో ఐఎంఎ రాష్ట్ర అధ్వర్యంలో ఈసదస్సు నిర్వహించడం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి అత్యధిక సంఖ్యలో డాక్టర్లు ఈవైద్యవిజ్ఞాన సదస్సుకు హాజరయ్యారు. ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డా.శ్రీనివాసరాజు ఈసంవత ్సరానికి అధ్యక్షునిగా ఎన్నికైన డా.రవికృష్ణ, రాష్ట్ర మెడికల్ కార్యవర్గ సభ్యులు డా.ప్రసాద్‌రెడ్డి, శాంతిరాం మెడికల్ కళాశాల వైస్ చైర్మన్ డా.మాధవి, కార్యనిర్వా హక కమిటి చైర్మన్ డా.మధుసూధన్‌రెడ్డి, కార్యదర్శి డా.అనిల్‌కుమార్, వైజ్ఞానిక కమిటీ చైర్మన్ డా.మధుసూదన్‌రావు, కార్యదర్శి డా.విజయభాస్కర్‌రెడ్డి, కన్వీనర్ డా.చంద్రశేఖర్, కోశాధికారి డా.పనిల్‌కుమార్, నంద్యాలశాఖ అధ్యక్షులు డా.జప్రుల్లా మహిళా విభాగం నాయకులు డా.నర్మద, డా.నాగమణి, డా.వసుధ, డా.లక్ష్మీ సౌజన్య, వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రముఖ వైద్యులు పాల్గొనా ్నరు.

## శ్రీశైలం చంద్రశేఖర్ కాటేజిలో భక్తుల సోమ్ము చోరి



**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్12,ప్రబాతవార్త :** శ్రీశైలం మల్లన్న దర్శనబాగ్యం కోరకు వచ్చిన భక్తుల సోమ్మును విడిది గృహంలో దోంగతనంకు గురిఅయినట్టు విశ్వసనీయ సమాచారం.వివరాల్లోకి వేళితే హైదరబాద్ నుండి శ్రీశైలం దర్శనం కోరకు వచ్చిన భక్తులు క్షేత్రంలో గల చంద్రశేఖర కాటేజిలో బస చేసేందుకు విడిది గృహంలో 9 వ తేదినాడు దిగినారని తెలిసింది.కాగా విడిది గృహంలో చేరిన భక్తులు రాత్రి సమయంలో దర్శనం చేసుకోని తిరిగి కాటేజికి చేరకకున్నట్టు తెలిసింది.దర్శనంకు వెళ్లే ముందు భక్తులు తమ యొక్క విలువైన బంగారు వస్తువులను తన వెంట తెచ్చుకున్న సూట్‌కేస్‌లో ఉంచి వేళ్లినట్లు తెలిసింది.తదుపరి భక్తులు ఉదయం సమయంలో సోమ్ము చోరికి గురిఅయినట్లు బాదితులు గుర్తించారు.ఈ చోరికి గురిఅయిన సోమ్ములో రమారమి పెద్ద మొత్తం లక్షాల్లోనే దొంగతనం జరిగినట్లు తెలుస్తుంది.సోమ్మును పోగోట్టుకున్న వ్యక్తులు తమ సోమ్ము కాటేజిలో ఎవరో దోంగతనం చేసారని బాదితులు శ్రీశైలం ఒకటవ పట్టణ పోలిస్ స్టేషన్‌లో పిర్యాదు ఇచ్చినట్లు సమాచారం.బాదితులు ఇచ్చిన పిర్యాదు మేరకు పోలిసులు ఈ జరిగిన దొంగతనంపై ఉన్నాతస్థాయి అదికారుల పర్యవేక్షణలో విచారించుచునట్లు తెలిసింది.ఇప్పటికే కాటేజిల్లో పనిచేసే దేవస్థానం సిబ్బందిని కొందరిని అదుపులోకి తీసుకోని విచారించడం జరుగుతుందని తెలిసింది.జరిగిన సంఘటనపై ఇది దేవస్థానంలో కాటేజిలో్ల పనిచేసే సిబ్బంది చేసారా,లేక బయటి వ్యక్తులు ఏవరైన చేసారా అనేది పూర్తి వివరాలు పోలిసుల విచారణలో వెల్లడి కావాల్సి ఉంది.

## జగనన్న కాలనీలో బినామీ పట్టాదారులకు వత్తాసు పలుకుతున్న అధికారులు

- జగనన్న కాలనీలో సౌకర్యాలులేక పేదల కన్నీరు

**పత్తికొండ,నవంబర్12,ప్రభాతవార్త:** పత్తికొండ జగనన్న లేఔట్‌లో బినామీ పట్టాలు పొందిన వారికి అధికారులు వత్తాసు పలుకుతున్నారని జనసేన నాయకులు ఆరోపించారు.శనివారం జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు పురుషోత్తం,ధర్మతేజ,వడ్డె వీరేష్‌లు పత్తికొండ పట్టణానికి సంబంధించి ఆదోని రోడ్డులో ఏర్పాటుచేసిన జగనన్న లేఔట్ కాలనీలో వారు పర్యటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు ఇళ్ల పట్టాలు వంకలు,వాగుల్లో ఇచ్చారన్నారు.అలాగే అధికారులు వారికి అనుకూలంగా ఉన్న వారికి ఒక్కో ప్లాట్‌ను రూ.30వేల నుండి రూ.3లక్షల వరకు అమ్ముకున్నట్లు జనసేన నాయకులు ఆరోపించారు.జగనన్న కాలనీలో అనేక చోట్ల బేస్‌మటలు చీలికలు వచ్చి దెబ్బతిన్నాయన్నారు.స్థానికుల అండతో వారికి అనుకూలంగా ఉన్నవారికి అధికారులు పట్టాలు పంపిణీ చేశారని వారు ఆరోపించారు.పత్తికొండ లేఔట్‌లో గ్రామీణ ప్రాంతాల నాయకులకు పట్టాలు ఇచ్చారని వారు ఆరోపించారు.పత్తికొండ పట్టణంలో నిరుపేదలను గుర్తించకుండా గ్రామీణ ప్రాంతాల నాయకులకు ఇవ్వడం ఎంతవరకు సమంజసమన్నారు.అసలైన నీరుపేదలు పత్తికొండ పట్టణంలో ఉండటానికి సెంట్ స్థలం కూడా లేదన్నారు.నిజమైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకుంటే 90రోజుల్లో పేదవారికి స్థలం కేటాయించి ఇళ్లు కట్టించి ఇస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకోలేకపోయారని వారు ఆరోపించారు.ఆయనకు తగ్గట్లుగా ప్రభుత్వ అధికారులు కూడా వారికి తోచినట్లు దోచుకుంటున్నారని జనసేననాయకులు ఆరోపించారు.జగనన్న కాలనీలో ఇళ్ల పట్టాల పంపిణీ పై పూర్తిగా విచారణచేసి నిజమైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని జనసేన నాయకులు కోరారు.గతంలో వీఆర్వోగా పనిచేసిన వారు బినామీ పట్టాలు పొందారని వారి బంధువులకు,స్నేహితులకు పట్టాలు ఇప్పించుకుని విక్రయించి సొమ్ము చేసుకున్నారని జనసేన నాయకులు ఆరోపించారు.ఇలాంటి అధికారులను గుర్తించి వారి పై కేసులు నమోదు చేయాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా జనసేన ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చాంద్‌బాషా,వీరేష్,ఎర్రిస్వామి,జీవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## గుంతలు పూడ్చారు



- కనెక్షన్లు ఇవ్వడం మొదలుపెట్టారు
-పైపులైన్ వేశారు - కనెక్షన్ మరిచారు వార్తకు స్పందించిన అధికారులు -ప్రభాతవార్తకు స్పందన

**నంద్యాల, నవంబరు 12, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలోని ఎస్‌బిఐ కాలనీ సమీపంలో ఉన్న రాణి ప్రమీల అసుపత్రి ప్రాంగణంలో గత పదిరోజుల క్రితం గుంతలు తీసి పైపులైన్ వేశారు. కానీ కొళాయి కనెక్షన్లు ఇవ్వలేదు అన్నవార్త శనివారం ప్రభాతవార్త పత్రికలో ప్రచురితం కావడంతో మున్సిపల్ అధికారులు స్పందిచారు. ప్రచురించిన వార్త విషయాన్ని మున్సిపల్ అసిస్టెంటు కమిషనరు వెంకటదాసు దృష్టికి వెళ్లడంతో స్పందించిన అధికారి వెంటనే ఆ ప్రాంతానికి మున్సిపల్‌శాఖ సిబ్బందిని తరలించి గుంతలు పూడ్చి కొళాయి కనెక్షన్లు ఇవ్వడం ప్రారంభించారు. గత వారం రోజులుగా ఆ ప్రాంత ప్రజలు తాగునీటి కోసం అల్లాడుతున్న విషయాన్ని ప్రభాతవార్త ప్రచురించింది. పైపులైన్ వేసి చోట మట్టికూడ వేయకుండా అలాగే వదిలేశారు. పాదాచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని అధికారుల దృష్టికి తేవడంతో స్పందించిన అసిస్టెంటు కమిషనరు వెంకటదాసు ఆ పనిని పూర్తిచేయడంతో ఆ కాలనీ వాసులు అధికారికి, సిబ ్బందికి, మున్సిపల్‌శాఖకు సమస్యను అధికారుల దృష్టికి తెచ్చిన ప్రభాతవార్తకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆ ప్రాంత నివాసి గిరిబోయిన నాగేంద్ర తెలిపారు.

## సిపిఎస్ ను రద్దుచేసి.. ఓపిఎస్‌ను అమలు చేయాలి




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి

**కర్నూలు విద్య, నవంబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సుమారుగా 2 లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి సి.పి.ఎస్‌ను పాదయాత్రలో ఇచ్చిన హామి మేరకు రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ్స కత్తి నరసింహారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్టీయు జిల్లా కౌన్సిల్ సమావేశం శనివారం సలాం ఖాన్ ఎస్టీయు భవనం నందు జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్ తిమ్మన్నలు హాజరయ్యారు. ఈసందర ్బంగా కత్తి ్త మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత 5 వేల మంది ఉపాధ్యాయులపై కేసులుపెట్టి వేదింపులకు గురిచేస్తున్నారని ఈతరహా విధానాలు మానుకోకపోతే రానున్న రోజుల్లో తగిన మూల్యంచెల్లించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. చత్తీష్‌గడ్, రాజస్తాన్, పంజాబ్, ఝుర ్ఖండ్ రాష్ట్రాలు సిపిఎస్‌ను రద్దుచేస్తే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల హామిని విస్మరించారని అరోపించారు. శాసన మండలి సభ్యత్వ నమోదు కోసం ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాఠశాలల్లోకి అడుగుపెట్టకుండ ప్రభుత్వ షరతులు విధించడం సరికాదన్నారు. ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రాథమిక విద్య బాధ్యతల నుంచి ప్రభుత్వం తప్పుకోవాలని చుస్తుందని, భవిష్యత్తులో ఉపాధ్యాయ నియమకాల కోసం డిఎస్సీలను నిర్వహించకూడదన్న నిర ్ణయానికి వచ్చినట్లు కనిపిస్తోందన్నారు. సమావేశంలో రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఇ షణ్ముర్తి, జిల్లా ప్రధాన కార్యదరి ్శ టికె జనార్ధన్,సి నాగరాజు, కార్యదర్శి ప్రసన్నరాజు, రమేష్, గోవింద్, శేఖర్, సుంకన్న, దేవదాస్, ముదాసీర్, షఫీ, రాంమోహన్‌రెడ్డి, వీరచంద్రయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 16న అక్రమ మద్యం సరఫరా చేసిన వాహనాలు వేలం

**కోవెలకుంట్ల,నవంబరు 12,ప్రభాతవార్త :**

ఈనెల 16వ తేదిన కోవెలకుంట్ల స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ పరిదిలో అక్రమ మద్యము సరఫరా చేస్తు పట్టు బడిన వాహనాలను వేలం వేస్తున్నట్లు సిఐ శ్రీనివాసులు చెప్పారు. శనివారము అయన మాట్లాడుతూ నవంబరు 16వ తేది ఉదయం 9.,30నిమిషాలకు వాహనాలు వేలం నిర్వహిస్తామని చెప్పారు. వేలంలో పాల్గొనే వారు తమ అదారు కార్డులో పాటు వేలం పాట పాడటానికి రూ 1000 చెల్లించాలని చెప్పారు. వాహనం దక్కించుకున్న వారు వెంటనే డబ్బులు చెల్లించి వాహనాలన్ని స్వాదీనము చేసుకోవాలని కోరారు.

## రాజీ మార్గమే రాజమార్గం-జర్జి

### 283 కేసులకు పరిస్కారము జరిమాన రూపములో రూ 11,87729 వసూలు



**కోవెలకుంట్ల,నవంబరు 12,ప్రభాతవార్త :** పచ్చనిపైరు పంటలతో కళ కళాడాల్సి న పల్లెల్లో చిన్న చిన్న వివాదాలుతో నిత్యము ఘర్షన పడుతూ మనశాంతిని కోల్పోతూ కుటుంబాలకు దూరముగా బ్రతకడము కంటే అందరు కలిసి మెలసి ఉంటే కలదు సుఖము అనే విదముగా గతంలో ఘర్షణలు పడిన వాటిని స్వప్తి పలికి రాజీనే రాజమార్గము నే సిద్దాంతము పాటిస్తు పల్లెలో సుఖంగా ఉండాలని జూనియర్ సివిల్ జర్జి అబ్దుల్ రహిమాన్ కోరారు. హైకోర్టు అదేశాల మేరకు శనివారము రాష్ట్ర వ్యాప్తంగా లోక్అదాలత్ కార్యక్రమము నిర్వహించారు అందులో బాగంగా కోవెలకుంట్ల జూనియర్ సివిల్ జర్జి అబ్దుల్ రహిమాన్ అద్వర్యంలో లోక్అదాలత్ నిర్వహించారు.ఇందులో 283 కేసులకు పరిస్కారము చూపారు.ఇందులో వివిద కేసులకు సంబందించి రూ 11,8729 విలువ గల వాటికి మోక్షం కల్పించారు.అందులో బాగంగాక్రిమినల్ కేసులు 57 చెక్ బోన్సు కేసులు 2, బార్యలకు భరణ కోసం వేసిన కేసులు 3 గృహహింస కేసు 1 పరిస్కారము చూపారు అలాగే అర్జీదారులకు సంబందించి (పియల్‌సి)కేసు 8కి సంబందించిన రూ 120234 వసూలు, అలాగే ఇతర కేసులు, నేరాలు అంగీకరించిన అడ్మిట్ అయిన కేసులు 11 కలిసి మొత్తం 209 కేసులకు పరిస్కారము చూపారు. వీటికి గాను రూ 641740 వసూలు,అలాగే సివిల్ 7 ,బాండ్ల కేసులు 4 లకు రూ 425321 వసూలు చేయించారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అద్యక్షులు అరికట్ల మల్లికార్జునపరెడ్డి సీనియర్ లాయర్లువాసగిరిసాయికృష్ణమూర్తి)లాయరుబాబు) జియల్ నరసింహులు,శ్రీనివాసులు,నాగశేషు జూనియర్లు చంద్రడు,అంజనేయులు, రమేష్, మదు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఆర్టీఎస్ ట్రైనింగ్ ప్రొగ్రామ్



ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

**కర్నూలు న్యూసిటి, నవంబరు 12, ప్రభాతవార్త:** టిడిపి జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు అదేశాల మేరకు శనివారం కర్నూలులోని దేవి ఫంక్షన్‌హాల్‌లో ఆర్టీఎస్ (రియల్ టైమ్ స్ట్రాటాలజీ) ట్రైనింగ్ ప్రో గ్రామ్ పాణ్యం, నందికోట్కూరు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అధ్వర్యంలో ఆర్టీఎస్ ట్రైనింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశంలో నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జీ మాండ్ర శివానందరెడ్డి, రాష్ట్ర గొర్రెల పెంపకం చైర్మన్ నాగేశ్వరరావుయాదవ్, మాజీ జడ్పీచైర్మన్ మల్లెల రాజశేఖర్, అకెపోగు వెంకటస్వామి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్‌లు పెరుగు పురుశోత్తమ్‌రెడ్డి, గుండం రమణారెడ్డి,నంద్యాల పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు కె పార్వతమ్మ,మాజీ ఎంపిపిలు ఎం శ్రీనివాస్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, మాదేష్, తెలుగుయువత అధ్యక్షులు ప్రభాకర్‌యాదవ్, గంగధర్ గౌడ్, జిల్లా కార్యదర్శి కేతురు మధు, పాణ్యం, నందికోట్కూరు నియోజకవర్గాల, మండలాల అధ్యక్షులు రామాంజనేయులు,గోవింద్‌రెడ్డి, కాత రమేష్‌రెడ్డి, పలుచాని మహేష్‌రెడ్డి,ఓబుల్‌రెడ్డి, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు యాదవ్ బూత్ కన్వీనర్లు, అర్బన్‌వార్డు ఇన్‌చార్జీలు, నాయకులు తదితరులు ఈప్రోగ్రామ్‌లో పాల్గొన్నారు.

## గృహానిర్మాణాలు వేగవంతం చేయండి

-జిల్లా గృహానిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టరు శేషుబాబు



**బండిఆత్మకూరు, నవంబరు 12, ప్రభాతవార్త:** మండలంలోని గ్రామాలలో నవరత్నాలు, పేదలందరికి ఇళ్లు పథకం కింద ఇంటిస్థలాలు పొందివారు తమ ఇళ్ళ నిర్మాణాలు త్వరతగతిన పూర్తిచేసుకునేలా అధికార సిబ్బంది, వాలంటీర్లు కృషిచేయాలని నంద్యాల జిల్లా గృహనిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టరు శేషుబాబు అన్నారు. శనివారం పెద్దదేవులాపురం గ్రామంలో నియోజకవర్గ స్పెషల్ అఫీసరు పరమేశ్వరీ (సెరికల్చర్ జెడి) కలసి గ్రామంలోని జగనన్న కాలనీలను సందర్శించారు. అక్కడ జరుగుతున్న పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర ్బంగా ఆయన మాట్లాడుతూ ఇంటిస్థలాలు మంజూరైన లబ్దిదారులు గృహాలు త్వరగా నిరి ్మంచుకోవాలని ఇళ్లు నిర్మించుకున్నవారికి బిల్లులు త ్వరగా మంజూరు చేస్తుందని బిల్లుల విషయంలో ప్రభుత్వం లబ్దిదారులకు మంజూరు చేయడంలో ముందుగా ఉందన్నారు. జగనన్న కాలనీల్లో ఏమైనా సమస్యలుంటే తమదృష్టికి తేవాలనా ్నరు. మండలంలోని మిగతా గ్రామాల్లో కూడ ఇంటినిర్మాణాలు చేపట్టె విధంగా మండల గ్రామస్థాయి అధికారులందరు లబ్దిదారులను ప్రొత్సహిం చాలన్నారు. కార ్యక్రమంలో డిఇ ఉమామహేశ్వర్‌రావు, ఎఇ సుంకిరెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంటు బాబా ఫకృద్దిన్ లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.